# మనం

# అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా



## ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయని చరిత్ర వైసీపీది




- ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు
- వైసీపీపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం
- ఇచ్చిన మాట ప్రకారం 16,346పోస్టులు భర్తీ
- మంత్రి నారా లోకేష్‌కు విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

**అనంతపురం ఏప్రిల్ 22 మనంన్యూస్ ప్రతినిధి :** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేదగ్గుపాటిప్రసాద్ ధ్వజ మెత్తారు. ప్రభుత్వం మోగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు జన్మదినం రోజున నిరుద్యోగులకు

మిగతా 2లో

## జూలకుంటలో మాజీమంత్రి ఉషశ్రీ చరణ్‌కు జననీరాజనం

- గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి
- అడుగడుగునా సమస్యల వెల్లువ



**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 22 మనంన్యూస్ :** మంగళవారం జూలకుంట గ్రామం పులకరిం చింది. సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ పర్యటన ఆద్యం తము మహిళలనిరాజనాలు,డప్పుల మోతలు, గ్రామ ప్రజల జయ జయ ద్వానాల నడుమ గ్రామం మొత్తం పులకరించి పోయింది. వైసిపి మండల కన్వీనర్ గజేంద్ర అన్ని తానై వ్యవహ రించగా, జూలకుంట సర్పంచ్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ రవీంద్రారెడ్డి, రఘునాథరెడ్డిలు మాజీ మంత్రి కి పుష్ప గుచ్చాలు అందించి,



మిగతా 2లో

## ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలి




- ప్రభుత్వ పథకాలు, వివిధ రకాల సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలి
- ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే విధంగా పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

*ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం ద్వారా అందే వివిధ రకాల సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలని, ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవిన్యూ భవనంలో జిల్లాలోని తహసీల్దార్లు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారులు, విలేజ్ సర్వేయర్లు సంబంధిత అధికారులకు ఐవిఆర్ఎస్ కు సంబంధించి కౌన్సిలింగ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని వారికి జిల్లా కలెక్టర్ దిశ, నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ సర్వీసులు, పథకాలకు సంబంధించి ప్రజల నుండి వారి అభిప్రాయాన్ని ఐవిఆర్ఎస్ ద్వారా గత మూడు నెలలుగా సర్వే చేయుడం జరుగుతున్న దని, ఐవిఆర్ఎస్ సర్వేలో భూ సర్వే నిమిత్తం రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారా.. ఈ సేవకు సంబంధించి నిర్ణయించిన రుసుము కంటే రైతుల నుండి ఎక్కువ రుసుము వసూలు చేశారా! క్షేత్రస్థాయిపర్యటనచేసి మీరు నిర్ణయాలు తీసుకుం టున్నారా!*

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 22 మనంన్యూస్ :** ఇలాంటి ప్రశ్నలను భూ సమస్యకు సంబంధించి ప్రజలను అడగడం జరుగుతూ ఉంటుందని, అందులో మన జిల్లాలో కళ్యాణదుర్గం డివిజన్‌లో 37 మంది, అనం తపురంలో డివిజన్ 30 మంది, గుంతకల్లు డివిజన్14 మంది విలేజ్ సర్వేయర్లపై నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగిందని తెలిపారు. ఇలా కొంతమంది ఒక్క విలేజ్ సర్వేపై చాలా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగిందని తెలిపారు. సివిల్ సప్లై సంబంధించి దాదాపు 17 నెగిటివ్ ఫీడ్ బ్యాక్ లు రావడం జరిగిందని, ఎవరైతే ఎండి యులు కార్డుదారుల నుండిఅదనంగా డబ్బులు వసూలుచేసిన ఎండియు లపై చర్యలు తీసుకోవాలని, అలాగే జాబ్ చార్ట్ ప్రకారం ప్రతి నెల అన్ని ఎండియులలో విచాం ఁణలు నిర్వహించాలని, ఐవిఆర్ఎస్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ద్వారా వచ్చి నటు వంటి ప్రాంతానికి వెళ్లి ఎంక్వైరీ చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లను ఆదేశించారు. ఈకేవైసీకి సంబ ంధించి 1లక్ష 39 వేల యూనిట్లు పెండింగ్లో ఉన్నాయో వాటిని ఈనెలాఖరునాటికి పూర్తిచేయా లని అధికారు లకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభు త్వం ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారునితో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగుతున్నదని, కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఎలాంటిపొర పాట్లకుతావుఇవ్వకుండా పారదర్శ కంగాపని చేయాలన్నారు.ఈకార్యక్రమంలో జాయి ంట్‌కలెక్టర్ శివ్‌నారాయణశర్మ,డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏఎస్ఓ జగన్మోహన్, తహసీల్దార్ లు, సిఎస్డిటీలు, విలేజ్ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.



## బాబా ఉత్సవాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి



**పుట్టపర్తి, ఏప్రిల్ 22 మనంన్యూస్ :** కార్యక్రమాలలో చేపట్టవలసిన పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్షిస్తూ పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. పుట్టపర్తి విమానా శ్రయలో ప్రత్యేక హెలిప్యాడ్ ల ఏర్పాటుతో పాటు అదనంగా హైలిప్యాడ్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాల గుర్తింపు, భద్రతా చర్యలు ట్రాఫిక్, పోలీస్ బందోబస్తు, రవాణా సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి సౌకర్యం, పట్టణ సుందరీ కరణ పనులు, భక్త జనుల కోసం తాత్కాలిక బస్సు స్టేషన్లఏర్పాట్లు, తాత్కాలిక వసతి, మొబైల్ టాయిలెట్స్, చిత్రావతి నది సుందరీకరణ, భద్రతా చర్యలు

మిగతా 2లో



శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మ దినోత్సవ వేడుకలలో భాగంగా జరిగే కార్యక్రమాలను జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తరపున ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి, సత్య సాయి బాబా ట్రస్ట్ సభ్యులతో కలిసి బాబా ఉత్సవాలపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నవంబర్ మాసం లో జరగనున్న శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే వేడుకల్లో పాల్గొనేందుకు భారత దేశ ప్రధాని కూడా రానున్న తరుణంలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్ల చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీసు, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులతో జిల్లా అధికారులు సమన్వయ సహకారాలతో తమకు అప్పగించిన పనులను ఆయా శాఖల ద్వారా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.

# ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయని చరిత్ర వైసీపీది

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన గిఫ్ట్ యని ఆయన అభిప్రాయ పడ్డారు. గత ఆరేళ్లు ఉపాధ్యాయ పోస్టులు ఎప్పటికైనా సాధించాలనే కలతో ఎంతో మంది నిరుద్యోగులు వేచి చూశారన్నారు. కానీ నోటిఫికేషన్లు విడుదల కాక నిరాశతో గడిపారన్నారు. ఎంతో మంది కోచింగుల కోసం ఉద్యోగాలు లేక తల్లిదండ్రులకు భారంగా ఉండలేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తమ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు వరంలా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకం 16,346 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఇదే ప్రాంతంలో నిరసనలు, ధర్నాలు చేపట్టామని,అయితే కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. పైగా వారిపై కేసులు పెట్టించే ప్రయత్నం చేశారన్నారు. ఇప్పుడు నిరుద్యోగులకు కలల సాకారం చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. దీనిపై హర్షం వ్యక్తం చేయాల్సిందిపోయి వైసీపీ నాయకులు ఇంకా సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నారని దగ్గుపాటి అగ్రహించారు.మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నిరుద్యోగుల ఇబ్బందులను నేరుగా చూశారని అప్పటి నుంచే ఒక కచ్చితమైన ప్రణాళికతో ఉన్నారన్నారు. భవిష్యత్ లో 25లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్పనిచేస్తున్నారన్నారు.ఇప్పటికేరాష్ట్రానికి అనేక పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. భవిష్యత్ లో యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తమ ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# న్యూఢిల్లీకి వెళ్లిన జిల్లా కలెక్టర్

- ఈనెల 23వతేదీన న్యూఢిల్లీలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు సంబంధించి యుపిఎస్సీ నిర్వహించే సన్నాహక సమావేశానికి హాజరుకానున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 22 మనంన్యూస్** : అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. యుపిఎస్సీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష - 2025 మే 25వతేదీకి షెడ్యూల్ చేయడం జరిగింది. న్యూఢిల్లీలోని యుపిఎస్సీ, ఎంపీ హాల్ లో ఈనెల 23వతేదీన బుధవారం సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు సంబంధించి యుపిఎస్సీ సన్నాహక సమావేశం నిర్వహించనుండగా, అనంతపురం జిల్లా నుంచి ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ హాజరుకానున్నారు. భారతదేశంలోని 77 జిల్లాల నుంచి జిల్లా కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొననుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అనంతపురం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం జిల్లాల నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# ఇతర ప్రాంతాల నుండీ ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలోకి గంజాయి రాకూడదు

- జిల్లా ఎస్పీ ఆదేశాలతో నార్కోటిక్స్ పసి గట్టడంలో శిక్షణ పొందిన జాగిలంతో స్థానికంగా రైళ్లలో విస్తృత తనిఖీలు
- రైలు బోగీలు, అనుమానాస్పదుల, వారి లగేజీలను క్షుణ్ణంగా చెకింగులు




**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 22 మనంన్యూస్** : ఇతర ప్రాంతాల నుండీ ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలోకి గంజాయి రాకూడదని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం త్రీటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్ స్థానిక రైల్వేస్టేషన్లో ఈరోజు తెల్లవారుజామున తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా అనంతపురంలో పోలీసులు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో సుశిక్షణ పొందిన షైనీ జాగిలం ద్వారా జిల్లా కేంద్రం గుండా వెళ్లే రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. ఒడిస్సాలోని భువనేశ్వర్ నుండీ బెంగుళూరుకు అనంతపురం మీదుగా వెళ్లే ప్రశాంతి ఎక్స్ ప్రెస్ రైలులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశారు. అనుమానాస్పదులు, వారి లగేజీలను షైనీ జాగిలం ద్వారా తనిఖీ చేశారు.

# బాబా ఉత్సవాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్

తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిం చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ ఉత్సవాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సవైద్య శిబిరాల ఏర్పాటు, పంచాయితీ మరియు మున్సిపల్ శాఖ ద్వారా పారిశుద్ధ్య పనులు, పార్కింగ్, విద్యుత్తు మరియు త్రాగునీటి సరఫరా లాంటి తదితర లాంటి ముఖ్య విభాగాల ద్వారా సేవలందించాల్సి ఉంటుందన్నారు. అలాగే మునిసిపాలిటీ పరిధిలో చేపట్టవ లసిన పనులు కూడా ప్రణాళికాబద్ధంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. డిఆర్ఓ నేతృత్వంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు ప్రస్తుత పనులపై పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అలాగే హెల్ప్ డెస్క్ ఏర్పాటుకు టూరిజం అధికారులు చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ ఆధ్వర్యంలో చిత్రావతి నది నందు గజ ఈతగాలను సిద్ధం చేయాలని, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి మున్సిపాలిటీ అధికారులు పుట్టపర్తి ఆర్డిఓ పర్యవేక్షణలో కార్యక్రమాలు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి వచ్చి వెళ్లే వరకు చేయాల్సిన ఏర్పాట్ల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పుట్టపర్తి డిఎస్పి ఆధ్వర్యంలో బుక్కపట్నం కర్ణాటక నాగేపల్లి, ఫైర్ ఆఫీసు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల్లో వాహనాల పార్కింగ్ స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.వేడుకలలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చిన్న పొరపాట్లకు తావివ్వరాదన్నారు. విధుల్లో ఏవైనా సమస్యలు ఉంటే ఇప్పటినుండే జాగ్రత్తగా వాటిని పరిశీలించుకుని పరిష్కార మార్గాల చర్యలు చేపట్టాలన్నారు. జయంతి ఉత్సవాలకు హాజరయ్యే భక్తజనులకు సామాన్య ప్రజలకు అంతరాయాలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, సత్య సాయి ట్రస్ట్ సభ్యులు చలం రోమల్, డిఆర్డిఎపిడి నరసయ్య, డిపిఓ సమత, పోలీసు, దేవాదాయ, విపత్తు నిర్వహణ, ఏపీ ఎస్పీడీసీఎల్, మత్స్య శాఖ, మున్సిపల్ తదితర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూలకుంటలో మాజీమంత్రి ఉషశ్రీ చరణ్‌కు జననిరాజనం

- గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి - అడుగడుగునా సమస్యల వెల్లువ

జన నిరాజనాల మధ్య ఘన స్వాగతం పలికారు. జూలకుంట గ్రామం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామం మొత్తం గడప గడపకు తిరిగారు. గ్రామంలో తిష్టి వేసిన సమస్యలపై ఆరా తీశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గడపకు, ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందజేసిన సంక్షేమ పథకాలు కులం కుశంగా వివరించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చీకటి ప్రభుత్వంగా మారి, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా, ఏదో ఒక సాకులు చెప్పుతూ, ప్రజలను మభ్యపెడుతున్నారని, ప్రతి గ్రామంలో ఈ కూటమి నాయకులు భీభత్సకరమైన దౌర్జన్యాలు, దాడులు నిర్వహిస్తున్నారని, అమాయకమైన ప్రజలపై అక్రమ కేసులు బనాయించే విధంగా అన్యాయం చేశారని, ఇలాంటి దొంగ హామీలు ఇచ్చే చంద్రబాబు లాంటి వాళ్లని నమ్మి మోసపోకండి అని ప్రతి ఒక్కరికి వివరించారు. తదనానంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు చేయాలని, ఆ దిశలో అందరికీ సమన్యాయం చేయాలని సూచించారు. గ్రామాల్లో భయానక వాతావరణం ఏర్పడకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఏడాదిలోపే గ్రామాలలో ప్రజలు వైసీపీ పై చూపిస్తున్న ఆదరణ భవిష్యత్తులో మార్పులకు శ్రీకారం చుడుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి డిసిఅశోక్,కన్వీనర్ గజేంద్ర, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, పలువురునాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజమే ప్రధాన లక్ష్యం

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**పుట్టపర్తి, ఏప్రిల్ 22 మనం న్యూస్ :** ఆరోగ్యమైన పిల్లలతో ఆరోగ్యమైన సమాజం నిర్మించడమే పోషణ అభియాన్ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. మంగళవారం ఉదయం పుట్టపర్తి లోని సాయిఆరామంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడ పోషణ ఆహార పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాల భాగంగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పోషక వారోత్సవాలు ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్వాడ పోషకాహార పక్షోత్సవాలు - 2019లో భారత ప్రభుత్వం ద్వారా ప్రారంభించ బడినట్లు తెలిపారు.ఈ దేశమంతటా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడియస్ శాఖ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో 15 రోజులపాటు ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. పోషణ్ పఖ్వాడా 2025 అనేది మహిళలు మరియు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహార భారత్ ను నిర్మించే దిశగా ఒక అడుగు ముందుకెళ్తున్నట్లు తెలిపారు.భారత ప్రభుత్వంలోని దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలతో పాటు సమాజాన్ని చైతన్య పరిచే దిశగా పలు అంశాలపై కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 7న పోషణ్ పక్వాడ వేడుకల నిర్వహణలో ముఖ్యంగా జీవితంలో మొదటి 1000 రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించుట అనే విషయం గురించి ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్య సూత్రాలను పాటించాల్సి ఉందని అలాగే ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.గర్భస్థ దశ (270 రోజులు నుండి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల వరకు (365-365) ప్రత్యేక పోషహార సంరక్షణ గురించి అవగాహన కలిగి ఉండి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గర్భం దాల్చిన మొదటి రోజు నుండే ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలతో పాటు పోషక విలువలు ఉన్న ఆహారంగర్భధారణ తీసుకోవాల్సిన అవసరముంటుంది అన్నారు. అదే సమయంలో 4 సార్లకు తక్కువ కాకుండా ఆసుపత్రికి వెళ్ళి వైద్య పరీక్షలు తప్పనిసరిగాచేయించుకోవాలని తెలిపారు. అలాగేవైద్యుల సూచన మేరకు టీటీ ఇంజెక్షన్వేయించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేలా నిర్ణయం తీసుకోవాలని బిడ్డ పుట్టిన వెంటనే 1 గంటలోపు తల్లిపాలు (ముర్రు పాల తో పాటు 0 డోస్ వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. పుట్టిన నాటి నుండి 3 సంవత్సరాల వరకు ప్రతి నెల ఎత్తు మరియు బరువులను తీయించాలని,3 నుండి 5 సంవత్సరాల వరకు 5 నెలలకు ఒకసారి ఎత్తు మరియు బరువులనుపరీక్షించుకోవాలన్నారు. సరైన మంచి పోషకాహారము, పరిశుభ్రమైన ఆహారం ద్వారా పిల్లలలో పోషకాహార లోపంను నివారించవచ్చునని కలెక్టర్ తెలిపారు.పోషణ్ పఖ్వాడా ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రోత్సహించడం ద్వారా బాల్యంలో ఊబకాయం నివారణపై కూడా దృష్టి పెడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై ముఖ్యంగా జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలతో పాటు గిరిజన తండాలలో పోషణ్ పక్వాడ పై విస్తృతంగా అవగాహన చైతన్య కార్యక్రమాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని కలెక్టర్చేతులమీదుగానిర్వహించారు. అలాగే సామూహిక శ్రీమంతాలు జరిగాయి. చివరిగా పోషక వారోత్సవాల ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించారు. తదనంతరం క్షేత్రస్థాయిలో ఐసిడిఎస్ శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న పోషణ పక్వాడ పోషక ఆహార స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమములో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ , డిఆర్డిఏ పిడి నరసయ్య, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డియంహెచ్ ఓ పైరోజా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, 12 ప్రాజెక్టుల సిడిపిఓలు, పోషణ అభియాన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ సుదీష్ వర్మ డిసిపిఓమహేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, డిసిపియు సిబ్బంది, ఓఎస్సీ సిబ్బంది, శిశుగృహ సిబ్బంది, ఐసిడిఎస్ ఉద్యోగులు తది తరులు పాల్గొన్నారు.

## బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్ట్‌ల ప్రధానం




**హిందూపురం ఏప్రిల్ 22 మనంన్యూస్ :** హిందూపురం మండలం కొట్నూరు వద్ద గల లోటస్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు డి జీవిత, ఆర్ తన్విత రెడ్డి లు గ్రీన్ బెల్ట్, మేఘన, జాహ్నవి , తనుషలు ఆరెంజ్ బెల్ట్, పావని ఎల్లో బెల్ట్ లను సాధించారు, పాఠశాల ప్రిన్సిపల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతప్రపంచంలో విద్యార్థినీలకు కరాటే, మార్షల్ ఆర్ట్స్ విద్యలలో ప్రావీణ్యత సంపాదించాలనితద్వారావారుమానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నారు, కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను మాస్టర్ జనార్దన్ రెడ్డి నిర్వహించారు కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయినీఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంత జిల్లా జైలులో బోరుగడ్డ అనిల్..

– కేసు విచారణ 30కి వాయిదా

**అనంతపురం ఏప్రిల్ 22 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా అనేక కేసుల్లో నిందితుడైన వైసిపికి చెందిన బోరుగడ్డ అనిల్ ను అనంతపురం జిల్లా జైలులు తరలించారు.నగరంలోని చర్చి స్థలం విషయంలో బోరుగడ్డ అనిల్ త్రీ టౌన్ సిఐ.ని బెదిరించిన కేసుకు సంబంధించి మంగళవారం అతడిని మొబైల్ కోర్టులో హాజరు పరిచారు. కేసు విచారణ ఈనెల 30కి వాయిదా పడడంతో తిరిగి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించకుండా అనంతపురం జిల్లా జైలులోనే ఉంచాలని మొబైల్ కోర్టు జడ్జి ఆదేశించారు.దీనితో పోలీసులు బోరుగడ్డ అనిల్ ను రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు కాకుండా అనంతపురం జిల్లా జైలుకు తరలించారు.

## చిన్నారులను కన్నబిడ్డల్లా సంరక్షించాలి



**రాప్తాడు, ఏప్రిల్ 22, మనంన్యూస్:** ఊరూరా అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులందరినీ తమకన్నా బిడ్డల్లాగా సంరక్షించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరత్న, హేమలత పిలుపునిచ్చారు. మంగళవారం రాప్తాడు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి సహాయకుల విద్యార్హత రికార్డులు పరిశీలించారు. సూపర్వైజర్లు మాట్లాడుతూ మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులందరికీ సకాలంలో పోషక పోషకాహారం అందించి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్ పరీక్షల్లో ఫస్ట్...ధర్మవరం హోమ్ గార్డు కుమార్తె



**ధర్మవరం ఏప్రిల్ 22 మనంన్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ పరీక్ష ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. ఈ పరీక్ష ఫలితాలలో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని సత్య సాయి నగర్ కు చెందిన హోమ్ గార్డు కె.ఎస్. ప్రకాష్ కుమార్తె కె.ఎస్. హేమ నందిని 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే ఓ ఆణిముత్యంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించి ధర్మవరంకు మంచి గుర్తింపును తేవడం తమకు ఎంతో సంతోషంగా గర్వంగా ఉందని తెలిపారు. తమ కుమార్తె హైదరా బాదులోని రిజనాన్స్ మౌర్య కాలేజీలో ( గర్ల్స్ క్యాంపస్) ఇంటర్మీడియట్ చేర్పించడం జరిగిందన్నారు. తెలంగాణలో 13 క్యాంపస్లు ఉన్నాయని వాటిలో తమ కుమార్తె ద్వితీయ స్థానం సాధించడం జరిగిందన్నారు.పదవ తరగతి ధర్మవరం మండలం నాగులూరు పి.సి.ఎం.ఆర్ పాఠశాలలోచదివిందన్నారు. ప్రస్తుతం హైదరాబాదులోని అదే కళాశాలలో ఎంసెట్ కోచింగ్ శిక్షణలో ఉందని తెలిపారు. కాగాహేమానందినికిఫోన్‌ద్వారాబంధుమిత్రులుశుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి పేరు చెప్పి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు



**ధర్మవరం ఏప్రిల్ 22 మనంన్యూస్ :** రాష్ట్ర మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేరు చెప్పి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని మంత్రి నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని 11వవార్డుకు చెందిన పలువురు బిజెపిలో చేరారు. కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హిందూ టైగర్ కగ్గోలు హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేరు చెప్పి కొందరు అక్రమాలకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా బియ్యం కార్డులు, పింఛన్లు, ఇంటి పట్టాలు,సీఎం రిలీఫ్ ఫండ్ తదితరములు ఇప్పిస్తామంటూ ప్రజల నుండి డబ్బు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసిందన్నారు. పట్టణంలో మంత్రి పేరు లేదా తన పేరు, బీజేపీ పేరు చెప్పి చందాలు అడిగినా,అక్రమాస్తులకు పాల్పడినా,భూ కబ్జాలు చేస్తున్నా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలను ఎవరు పాల్పడినప్పటికీ వెంటనే తన దృష్టికి తేవాలన్నారు. తాను 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని, పిర్యాదు చేస్తే చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేస్తానన్నారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణంలోని 40 వార్డులలో బీజేపీకి ఎవరినీ అధికారికంగా వార్డు ఇన్చార్జిగా ప్రకటించలేదన్నారు.కనుక ధర్మవరం పట్టణ ప్రజలు గమనించాలని కోరారు.

# లగేజీ వాహనాలలో ప్రయాణీకులను తరలిస్తే చర్యలు తప్పవు



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 21 మనంన్యూస్ :** లగేజీ వాహనాలలో ప్రయాణీకులను తరలిస్తే చర్యలు తప్పవని తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ సి.ఐ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో తనిఖీలు చేపట్టిన తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీసులు వంగనూరు క్రాస్ వద్దతనిఖీలు చేపట్టారు. కడప జిల్లా కొలతలకొండ నుంచి కర్నూలు జిల్లా పత్తికొండకు లగేజీ వాహనంలో 20 మంది ప్రయాణీకులను తీసికెళ్తున్నట్లు సి.ఐ గుర్తించారు. లగేజీ వాహ నాలలో ప్రయాణం సురక్షితం కాదని...వారందరిని అటుగా వెళుతున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుకు ఎక్కించి పంపారు. సదరు లగేజీ వాహనాన్ని సీజ్ చేసి తదుపరి చర్యలు కోసం ఎంవిఐ కు పంపామని సి.ఐ తెలిపారు.



# తండ్రి పేరు పెట్టుకున్న కాలనీని కూడా అభివృద్ధి చేయలేకపోయిన కేతిరెడ్డి

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో ప్రతి పనికి కమీషన్లు.. మంత్రి సత్యకుమార్ రాకతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ధర్మవరం
- రాష్ట్ర మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు - ధర్మవరం బీజేపీలోకి భారీగా చేరికలు

**ధర్మవరం, ఏప్రిల్ 22 మనం న్యూస్:** తండ్రి పేరు పెట్టుకున్న కాలనీని కూడా అభివృద్ధి చేయలేకపోయిన అసమర్థ వ్యక్తి కేతిరెడ్డి వెం కట్రామిరెడ్డి యని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ధ్వజమెత్తారు. ధర్మవరం పట్టణం 11వ వార్డులో బిజెపి నాయకులు లాయర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు నరేష్, హేమలత, నాగలక్ష్మిలు తమ అనుచర వర్గంతో కలిసి మంగళవారం హరీష్ బాబు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ధర్మవరం బిజెపి ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.సి.పి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి తన తండ్రి పేరు మీద కాలనీ ఏర్పాటు చేసినప్పటికీ, వాటిలో కనీస వసతులు కూడా కల్పించ లేదన్నారు.పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి అయినప్పటికీ తన తండ్రి పేరు మీద ఉన్న కాలనీని అభివృద్ధి చేయక పోవడాన్ని ఏమని చెప్పా లని హరీష్ బాబు ప్రశ్నించారు. ధర్మవరం ప్రజ లను కేతిరెడ్డి కబ్జాలు, దందాలతో ఇబ్బందులకు గురి చేశాడని ఆయన ఆరోపించారు. గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ పొందాలంటే నాయకుల సిఫార్సులతో పాటు కమిషన్లు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా స్వామ్య కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సత్యకుమార్ యాదవ్ ధర్మవరం శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత వైసిపి అవినీతికి అడ్డుకట్ట వేశారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారుని ఆయన పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందిస్తూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారన్నారు. గత వైసీపీ పాలనలో ఎదురైన దుస్థితులకు నిదర్శనంగా కేతిరెడ్డి కాలనీలో డ్రైనేజ్, రోడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా లేవని ఆయన విమర్శిం చారు. అవినీతికి మరో పేరు కేతిరెడ్డి పాలన అని కేతిరెడ్డికి వాట్సాప్ కాల్స్ చేసి బీజేపీలో చేరుతున్న వారిని ఆయన బెదిరించడం ప్రారంభించాడ న్నారు. ఆయన బెదిరింపులకు ఎవరూ భయ పడాల్సిన అవసరం లేదని,తమ నాయకుడు సత్య కుమార్ యాదవ్ కనుసైగ చేస్తే ఎదుర్కోవడానికి సత్యన్న సేన సిద్ధంగా ఉంటుందన్నారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ కు దేశ



వ్యాప్తంగా ప్రముఖ నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల విషయంలో రాజీ పడకుండా ప్రజలతో మమేకమై తాము పనిచేస్తున్నామన్నారు. ప్రజల అవసరాల కోసం తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా మంటూ హరీష్ బాబు పేర్కొన్నారు. సత్యకుమార్ నాయకత్వంలో ధర్మవరం పట్టణం, గ్రామాలు, వెనుకబడి ఉన్న వీధుల్లో అభివృద్ధి సంకేతాలు స్పష్టంగాకనిపిస్తున్నాయన్నారు. పంచవర్ష ప్రణాళిక నిధుల ఆధారంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, గూడ్స్ షెడ్ కొట్టాల, ఇందిరమ్మ కాలనీల అభివృద్ధి వంటి ఎన్నో పనులు జరుగుతున్నాయన్నారు. నేడు ధర్మవరానికి అభివృద్ధి తాలూకు రూపం కనిపిస్తోందంటే అది పూర్తిగా మంత్రి సత్యకుమార్ శ్రమ ఫలితమేనని హరీష్ బాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు జింక చంద్రశేఖర్,రూరల్అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్,రూరల్ మాజీఅధ్యక్షులు భక్తవత్సల నాయుడు,డి.వి. శ్యామ రావ్, బిల్లే శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, చంద్రమౌళి,డోలా రాజారెడ్డి, పోతు కుంటరాజు,నరప్పచిన్న లింగ మయ్య,జగ్గ నాగరత్నమ్మ, వరలక్ష్మి, దేవి ప్రియా, విజయలక్ష్మి, రూప, తులసమ్మ, పాల్గొన్నారు.

# ఒంటరి మహిళకు రెండు నెలలకు సరిపడా సరుకులు అందజేత

**అనంతపురం, ఏప్రిల్ 22, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి చేతుల మీదుగా పాపంపల్లి గ్రామానికి చెందిన ఒంటరి మహిళ నందిని కుటుంబానికి రెండు నెలలకు సరిపడా సరుకులు అందించారు. పాపంపల్లి గ్రామంలో నందిని అనే మహిళ ఒంటరిగా జీవనం సాగిస్తుంది. కూలీ పనులకు వెళుతూ ఇద్దరు కూతుర్లను చదివించుకుంటూ జీవిస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆమెను పరిశీలించిన నిర్మలమురళి మంగళవారం రెండు నెలలకు సరిపడా 32 రకాల వస్తువులు అలాగే ఒక బియ్యం ప్యాకెట్ ను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీ యులు వారి సహకారంతో ఈ కార్యక్రమాన్నిచేసామన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్న వారికిప్రతి ఒక్కరూ సహాయంచేయాలనికోరారు. ఒంటరిగా జీవిస్తున్న నందినికి మరింత సహాయం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సృజనాత్మకతను శాస్త్రీయ పరిశోధనలను వెలికి తీయడానికే యురేకా సైన్స్ ఎక్స్పో

– హెచ్ ఎం లక్ష్మీనారాయణ రెడ్డి – మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజమే జానవిజ్ఞాన వేదిక లక్ష్యం – జెవివి నేత డాక్టర్ ఆదిశేషు



**ధర్మవరం ఏప్రిల్ 22 మనం న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మతను వెలికి తీయడానికి చేయు ప్రయత్నమే యురేకా సైన్స్ ఎక్స్ పో యని ధర్మవరం గణేష్ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన యురేకా సైన్స్ ఎక్స్ పో విజేతల అభినందన సభలో పాఠశాల హెచ్. ఎం. ప్రసంగించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన "ప్రయోగాల ఆన్లైన్ వీడియో కంటెస్ట్ యురేకా సైన్స్ ఎక్స్పో"లో తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో విజేతలుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు సంబరాలతో పాటు సైన్స్ ప్రయోగాల వీడియో కాంటెస్ట్ యురేకా సైన్స్ ఎక్స్పో విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలను, దృక్పథాన్ని పెంచేందుకు ,శాస్త్రీయ పరిశోధనలకు నాంది పలికేందుకు దోహద పడుతుందన్నారు.ఈ సంధర్భంగా విజేతలుగా నిలిచిన డి.మేఘన, సి.తేజస్విని లను అభినందించారు.జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్నదన్నారు.జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ, నైతిక విలువలతో కూడిన విద్య ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, స్వావలంబన కోసం కృషి చేస్తున్నదన్నారు. మానవాళి ఎదుర్కొనే ఆనేక సమస్యలకు పరిష్కారం చూపేది సైన్స్ మాత్రమేనన్నారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యలో మూఢనమ్మకాలను చొప్పించే ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలన్నారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పాఠశాలలు, కళాశాలల్లో అత్యాధునిక ప్రయోగశాలను అభివృద్ధి చేయాలన్నారు.ఈ మధ్య బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న అధికారులు, పాలకులు సైన్స్ పేరుతో సుడో సైన్స్ ను ప్రచారం చేస్తూ ప్రజలను మూఢనమ్మకాల్లోకి నెట్టేస్తున్నారన్నారు. దీనిని గమనించి ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జేవీవీ పట్టణ ప్రధానకార్యదర్శివైనరేంద్ర బాబు, ఏ.పి.టీ.ఎఫ్.నాయకులు రవీంద్రా రెడ్డి,సైన్స్ ఉపాధ్యాయులు శేఖర్, గోపి,వెంకటరముడు, తదితరులు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బహుళ వ్యాపారస్తులతో సమీక్ష సమావేశం



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 21 మనంన్యూస్ :** 28- 2- 2025 తేదీన జరిగిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, చైర్మన్, రోడ్డు భద్రత కమిటీ వారి ఆదేశాల మేరకు ఈరోజు అనంతపురం నగరపాలక సంస్థ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని బహుళ వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నగరంలోని 40 కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సదరు వ్యాపారస్తులు భాగస్వాములు కావాలని నగర కమీషనర్ బాలస్వామి ,డి.ఎస్.పి శ్రీనివాసులు కోరడమైనది. ఈ కూడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్ క్రైమ్ సమస్యల నివారణకు దోహదపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా లక్కీ 9 హోటల్ యజమాని సుధాకర్ రెడ్డి మరియు లోవరాజ్, మనపురం జ్యువలరీ మేనేజర్, కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా తమ వంతు బాధ్యతగా చేరొక కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు మిగిలిన వారు తమ యాజమాన్యంతో మాట్లాడి తమ వంతు బాధ్యతను నెరవేర్చగలమని తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి , ఎస్ఈ చంద్రశేఖర్ ,ఈ .ఈ షాకీర్ హుస్సేన్ పోలీస్ శాఖ డిఎస్పి శ్రీనివాసులు సంబంధిత మున్సిపల్, పోలీసు శాఖ అధికారులు నగరంలోని బహుళ వ్యాపార సముదాయాల యజ మానులు / సిబ్బంది హాజరు కావడం జరిగినది



# అనధికార లేఅవుట్లపై వరస దాడులు

– అహుడా చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మ ఆదేశాలతో వేగం పెంచిన అధికారులు

– రేకులకుంట, దయ్యాలకుంటపల్లి, చెన్నంపల్లి, నార్పల ప్రాంతాల్లో లేఅవుట్ల రాళ్ల తొలిగింపు



**అనంతపురం, ఏప్రిల్ 22, మనంన్యూస్ :** అహుడానిబంధనలు పాటించకుండా అక్రమంగా వేసిన లేఔట్లపై చర్యలు తీసు కోవాలని అహుడ చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్ పర్సన్ శివ నారా యణ శర్మ ఆదేశించిన నేపథ్యంలో అధికారులు వేగంపెంచారు. రెండు నెలల వ్యవధిలోనే నాలు గుసార్లు వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహిం చారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు గుర్తిం చిన అనధికార లేఔట్ లపై ఉక్కు పాదం మోపు తున్నారు. మంగళవారం అహుడ పరిధిలోని రేకులకుంట సర్వేనెంబర్ 260, దయ్యాలకుంట పల్లి సర్వేనెంబర్ 117, చెన్నంపల్లి సర్వేనెంబర్ 435/1,నార్పల సర్వేనెంబర్ 11, 24, సర్వేనెం బర్ 5,6, సర్వే నెంబర్ 22, 23, సర్వే నెంబర్ 4లలో వేసిన అక్రమ లేఔట్లలో ఆయా పంచాయతీ కార్యదర్శుల తో పాటు అహుడ సిబ్బంది లేఅవుట్ల రాళ్ళను తొలగించారు. తక్షణమే అనుమతులు తీసుకోవాలనిఆదేశాలు జారీ చేశారు. లేని పక్షంలో తదుపరి కఠిన చర్యలకు బాధ్యులవుతారని హెచ్చ రించారు. ఈ సందర్భంగా చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ అనధికార లేఔట్ల విషయంలో ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. అహుడ నిబంధన లకు లోబడి అనుమతులు తీసుకొని పక్షంలో చట్టపరంగాముందుకెళ్లాలని అధికారులను ఆదేశిం చామన్నారు. కార్యక్రమంలో అహుడ ప్లానింగ్ ఆఫీసర్ఇషాక్, జెపిఓహరీష్చౌదరి, ప్లానింగ్ సిబ్బంది, ఆయా పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుప్తా పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజ

– పండుగ వాతావరణంలో విద్యార్థులు

**అగళి ఏప్రిల్ 22 మనం న్యూస్:** స్థానిక గుప్తా పాఠశాలలో స్కూల్ డే సందర్భంగా పాఠశాల కమిటీ యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం సరస్వతీదేవి పూజను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగ వాతావరణంలో పాఠశాల విద్యార్థులు సందడి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ – 2 చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపం లో సరస్వతీ దేవి విగ్రహానికి పూజా కార్యక్రమం నిర్వహించారు.వేద పండితులు విద్యార్థులను ఆశీర్వదించిన అనంతరం జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ గుప్తా పాఠ శాల మరింత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు.ప్రాథమిక స్థాయి నుండి సాధిస్తున్న ఉత్తీర్ణత శాతం విద్యార్థులకు జీవితంలో వినూత్న మార్పును తీసుకు వస్తుందన్నారు. ప్రాథమిక స్థాయి నుండి మాధ్యమిక స్థాయి ఉత్తీర్ణతతోనే ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరచడం సాధ్యం అవుతుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం స్కూల్ కమిటీ సభ్యులు గ్రామపెద్దలు మండల విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడుకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు



మాట్లాడుతూ అగళి మండలంలో మంచి ఎంఈఓ ఉన్నారని వారిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులు,ప్రిన్సిపల్ రఘురాం, ఉపాధ్యాయబృందం,పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మనూరు జయరాం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసి నేటికి సంవత్సరం పూర్తి...



**గుంతకల్లు ఏప్రిల్ 22 మనంన్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం నేటికి గుంతకల్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసి సంవత్సరం పూర్తి చేసుకున్నారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నామినేషన్ వేసే సమయంలో గుంతకల్లులో భారీ జన సందోహం మధ్య ర్యాలీగా గుమ్మనూరు జయరాం 22 ఏప్రిల్ 2024వ తేదీన మధ్యాహ్నం నామినేషన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి,నామినేషన్ల టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, లీగల్ సెల్ ట్రెజరర్ అంజన్ రెడ్డి మరియు ఆలూరు న్యాయవాది యుగంధర్ వారి ద్వారా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన రోజే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా గెలిచి చంద్రబాబుకు గిఫ్ట్ ఇస్తా పత్రికా ముఖంగా తెలియజేశారు.ఆ విధంగానే అఖండ విజయం సాధించి, గుంతకల్లు నియోజవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఎన్నికల సమయంలో క్షేత్రస్థాయిలో టిడిపి లీగల్ అడ్వైజర్గా న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి తోటి న్యాయవాదులు కృషి చేశారు. ఎన్నికల సమయంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేసినట్లు తెలిపారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో గోరంట్ల మండల విద్యార్థుల ప్రతిభ...

**గోరంట్ల ఏప్రిల్ 22 మనం న్యూస్** : గోరంట్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడుఅతావుల్లా (ఆంధ్రప్రభ) కుమారుడు మహమ్మద్ రిహాన్ తెలంగాణ ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 1000 మార్కులకు గాను 989 మార్కులతో సత్తా చాటాడు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మండల వ్యాప్తంగా అతావుల్లా మిత్రులు పట్టణవాసులు విద్యార్థికి అభినందనలు తెలుపారు. అదేవిధంగా గోరంట్ల మండలం గౌనివారిపల్లి గ్రామానికి చెందిన శివ ప్రసాద్ గౌడ్, ధరణి నాగశ్రీ దంపతుల కుమారుడు శశాంక కృష్ణ మంగళవారం విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాలలో సత్తా చాటాడు.హైదరాబాద్లో ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి ఎంపీసీలో 470 మార్కులకు 466 మార్కులు సాధించాడు. శశాంక కృష్ణను తల్లిదండ్రులు, గౌనివారిపల్లి గ్రామస్థులు అభినందించారు.




# ఘనంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమం ప్రారంభం

**అగళి,ఏప్రిల్ 22 మనం న్యూస్:** స్థానిక ఏపి మోడల్ స్కూల్ నందు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమం ను ఎంఈఓ 2 ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంవత్సరానికి గాను 32 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఇకపై ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం కొనసాగుతూ ఉంటుందని తెలిపారు.దీనివల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు స్కౌట్ గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నాగరాజు గుప్తా,తమ సిబ్బంది, మండల విద్యాధికారి ౦2 చంద్ర శేఖర్ నాయుడు,ప్రిన్సిపల్ జాఫర్, ఉపాధ్యాయ బృందం,పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## గుత్తిలో హిందూ ఐక్య అనుబంధ సంస్థ ర్యాలీ




**గుత్తి రూరల్ ఏప్రిల్ 22 మనంన్యూస్** : గుత్తిలో హిందూ ఐక్య అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్ లోహిందువులపై దాడిని ఖండిస్తూదాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆర్ అండ్ బీబంగ్లా వద్ద నుంచి రాయల్ సర్కిల్ వరకు అక్కడి నుంచి ఎన్టిఆర్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై,హిందువుల ఐక్యతవర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య అనుబంధ సంస్థలు పాల్గొన్నారు.

## గుత్తి అర్బన్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన కమీషనర్



**గుత్తి రూరల్ ఏప్రిల్ 22 మనంన్యూస్:** గుత్తి మునిసిపాలిటీ పరిధిలో 9వ సచివాలయం 18వార్డు జంగాల కాలనీ యందు నిర్మింపబడుచున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (అర్బన్ హెల్త్ సెంటర్) ను మంగళవారం మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ,డి.ఈ.ఈ హేమచంద్ర తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్బంగా సదరు సెంటర్ యందు సౌకర్యాలు,హెల్త్ సెంటర్ యందు ముగింపు పనులను పర్యవేక్షణ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులు పూర్తి చేయాలని సిబ్బంది వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనారిటీ కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతం



**రాప్తాడు, ఏప్రిల్ 22,మనంన్యూస్:** రాప్తాడు గ్రామ పంచాయతీ ముస్లిం మైనారిటీ కాలనీలో మండల అధికారులు అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ సాకే తిరుపాలు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ కాలనీలో నివాసాల నడుమ మురుగు కాలువలు నిర్మించి అందు బాటులోకి తీసుకొస్తున్నామన్నారు. స్థానికులందరూ నివాసాల నడుమ శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. నివాసాల నడుమ రోడ్డుకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను యంత్రాల సాయంతో తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, సర్వేయర్ గంగాధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

**పెనుకొండ ఏప్రిల్ 22 మనంన్యూస్** : రాచువారిపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ అబ్దుల్లాపై చర్యలు తీసుకోవాలని మలిగల బాబ్ జాన్ మంగళవారం పెనుకొండ పోస్ట్ ఆఫీస్ నందు ఐపీఓ విమల్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాబ్ జాన్ మాట్లాడుతూ...ఏప్రిల్ 13వ తేదిన నా మొబైల్ ఫోన్ స్టేటస్‌గా వైయస్సార్సీపి నాయకుల వీడియోలో ఉంచానని నాపై పుట్టపర్తి మండలం రాచువారిపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ అబ్దుల్లా (అబ్బు ) ఫోన్లో అసభ్యకరంగా మాట్లాడడమే కాకుండా నాపై దాడి చేశాడని అందుకుగాను ముదిగుబ్బ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని, తాను ఒక ప్రభుత్వ ఉద్యోగిని అని మరచి విచక్షణ రహితంగా దాడి చేసిన షేక్ అబ్దుల్లా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశాడు.



# కుంచిటి వక్కలిగా సముదాయ భవనం నిర్మాణం నకు చేయుత నివ్వండి

– సంఘం అధ్యక్షులు అనంతరాజు



**అమరాపురం,ఏప్రిల్ 22,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని బ్యాగర్ల పల్లి క్రాస్ వద్ద కుంచిటిగర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కుంచిటిగర సముదాయ భవనం (కల్యాణమండపం) నిర్మాణం పనులను పూర్తి చేసేందుకు మన కుల బా%శీ%దవులు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యధగా చేయూత నివ్వాల్సిందిగా సంఘం అధ్యక్షులు బి.అనంతరాజు కోరారు. అమరాపురం మండలం, పేలుబండలో 2 వ రోజు సోమవారం కుంచిటిగర సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పేలు బండలో రెండవరోజు 62 మంది సభ్యత్వం తీసుకొన్నారన్నరు. కుంచిటిగ సముదాయ భవనం నిర్మాణం కోసం సభ్యత్వంతో పాటు లక్ష్మణమూర్తి రూ 1వేయి, మంజునాథ్ రూ 1500, మంజునాథ్ రూ 5వేలు, వెంకటేష్ రూ 3వేలు, దొడ్డన్న రూ 10వేలు, ఈరన్న 10వేలు విరాళం ప్రకటించారన్నారు. సభ్యత్వంతో పాటు విరాళం ప్రకటించిన వారందరికి అధ్యక్షులు సంఘము తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బసవనపల్లి ఉగ్రప్ప డైరెక్టర్లు టీచర్ ఉమేష్ సి.సి గిరి బి.కాంతరాజు, నాయకులు లాయర్ రంగనాథ్, రంగారెడ్డి, బోజే గౌడ్, మాజీ సర్పంచ్ ఈరన్న, మల్లికార్జున, హనుమంత రెడ్డి, హనుమంతరాయప్ప, పాండు రంగప్ప, నాగేంద్రప్ప, వెంకటేష్, రంగస్వామి, మంజునాథ్, తదితరులు పేలుబండ కుంచిటిగ కులబాంధవులు పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యవసాయం యాజమాన్య పద్ధతులు సర్టిఫికేషన్ పరిశీలన

– మడకశిర వ్యవసాయశాఖ ఎడిఎ కృష్ణ మీనన్



**మడకశిర,ఏప్రిల్ 22,మనంన్యూస్:** ఉత్తమ వ్యవసాయ వ్యవసాయ యాజమాన్యం సర్టిఫికే షన్ పట్ల పరిశీలన,అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు మడకశిర వ్యవసాయ శాఖ ఎడిఎ కృష్ణ మీనన్ తెలిపారు. ఐఎన్ డి,జి.ఎ.పి. సర్టిఫికేషన్ ( ఉత్తమ వ్యవసాయ పద్ధతులు యాజమాన్య పద్ధతులు) కోసం గుడిబండ వ్యవసాయ శాఖ, అనుబంధ ఉత్పత్తిదారుల ఎంఎసిఎస్ లిమిటెడ్ ద్వారా ఏపీఎస్ఓపిసి ఓ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రీయ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ)కి నమోదు చేసుకోబడిన మడకశిర డివిజన్ కి సంబంధించిన 34 మంది రైతుల పొలాలను బి.వెంకటేష్ ఇవాల్యుయేటర్, ఏపీ ఎస్ఓపిసిఎ, శ్రీ సత్య సాయి జిల్లా, పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలని రైతులకు వారు సూచించారు. విత్తన ధ్రువీకరణ ప్రాముఖ్యతను తెలియచేసారు. పురుగు మందుల అవశేషాల పరీక్ష నిమిత్తం విత్తన నమూనాలను సేకరించి ల్యాబ్‌కి పంపించారు. ఎడిఎ కృష్ణ మీనన్, మడకశిర, గుడిబండమండలాలకుచెందినతిమ్మప్పవ్యవసాయశాఖఅధికారులు తిమ్మప్ప ,వీరనరేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎఫ్‌పిఓ సిబ్బంది,రైతులు, పాల్గొన్నారు.

# అనంత ఆర్ట్స్ కళాశాలలో ప్రపంచ భూమి దినోత్సవం

– మొక్కలు నాటిన విద్యార్థులు




**అనంతపురం ఏప్రిల్ 22 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రపంచ భూమి దినోత్సవం సందర్బంగా మంగళవారం ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయకార్యాలయంఆధ్వర్యంలోస్థానికప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ. బి.వై. ముని ప్రసాద్, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. పద్మశ్రీ లు మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భూమి, గాలి, నీరు, వృక్ష జీవితం, జంతువుల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించబడిందన్నారు. కనుకప్లాస్టిక్‌నిషేధాన్నికచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు. అంతేకాకపర్యావరణపరిరక్షణపైఅందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఏ.పీ.పీ.సీ.బీ అధికారులు పి. ఉమ మల్లేశ్వరి,ఎన్. మహేష్ లతో పాటు, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు బాలాజీ నాయక్, విష్ణు ప్రియ, జువాలజీ లెక్చరర్ రాజశేఖర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా ఎబివిపి ఆధ్వర్యంలో పక్షులకోసం చెట్లమీద మట్టిపత్రాలను కట్టి వాటిల్లో నీళు పెట్టడం జరిగింది. కాగా వాటిలో రోజు నీళ్లు నింపే బాధ్యతను ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అజయ్ కుమార్, అశోక్, చంద్ర శేఖర్, వెంకట సాయి తధితర విద్యార్థులు తీసుకోవడం జరిగింది. ఐతే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రశాంత్, భైరవ, మురళీ కృష్ణ, తిప్పేస్వామి,బసవరాజు, మల్లికార్జున, తదితర విద్యార్థులు కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

# మస్తాన్ వలి స్వామి దర్గా తందూరిలో గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 22 మనంన్యూస్ :** పట్టణంలో ని రెండవ వార్డ్ కౌన్సిలర్ మెహరున్నిసా బేగం ఆమె భర్త పి ఎస్ మస్తాన్ ఆధ్వర్యంలో మస్తాన్ వలిస్వామి దర్గా తందూరి కార్యక్రమంలో ముఖ్య అతిథులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ సోదరుడు గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్,టిడిపి కౌన్సిలర్ ప్రభాకర్, నందీశ్వర్,చిప్పగిరి ప్రతాప్, కళ్యాణ్,ఫ్రూట్ మస్తాన్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ఎంఐఎస్,ఆర్‌సిహెచ్ పోర్టల్ శిక్షణా కార్యక్రమం

**గుంతకల్లు ఏప్రిల్ 22 మనంన్యూస్ :** మండల రెవెన్యూ డివిజన్ పరిధిలోని పిహెచ్ సి ,యూ పి హెచ్ సి లలో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి హెచ్ఎంఐఎస్ ఆర్.సి.హెచ్ పోర్టల్ నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులతో పాటు, సి.హెచ్.ఓ. /ఎమ్.పి.హెచ్.ఈ.ఓ, ఫార్మసిస్ట్, నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు డిఈఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణా సదస్సుకు డిపిఎంయూ డా. రవిశంకర్, జిల్లా గణాంకాధికారి మహమ్మద్ రఫీ, మరియు డిపిఓ కిషోర్ కుమార్ శిక్షణాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శిక్షణా కార్యక్రమంలో భాగంగా, నవీకరించిన హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలను ఖచ్చితంగా నమోదు చేసే విధానం ఏవైనా తప్పులు లేకుండా సేవల నమోదు పద్ధతులు మాతా శిశు సంరక్షణ జాతీయ



ఆరోగ్య కార్యక్రమాల అమలు మాతా శిశు మరణాల సమా చారం క్వాలిటీ కంట్రోల్ వంటి అంశాలను వివరించారు. జిల్లా గణాంకాధికారి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఏఎన్ఎంలు ,ఎం.ఎల్.హెచ్.పి లకు కూడా ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఎమ్.పి.హెచ్.ఈ.ఓ లు చురుకుగా పాల్గొన్నారు.

## ముగింపు పోషణ పక్వాడా కార్యక్రమం..



**గుంతకల్లు ఏప్రిల్ 22 మనంన్యూస్ :** పట్టణంలోని మస్తాన్ పేట,బెంచి కొట్టాల సుభాష్ చంద్రబోస్ స్కూల్లో అంగన్వాడి పిల్లలను 5 ప్లస్ చేర్పించారు. ఈకార్యక్రమంలోహెచ్ఎంరమేష్,ఐసిడిఎస్‌సూపర్వైజర్ పుష్పవతి ఆధ్వర్యంలో మంగళవారం ముగింపు పోషణ పక్వాడా కార్యక్రమం భాగంగా కమ్యూనిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు టీవీ మొబైల్ లో ఎక్కువ సమయం గడప రాదని పిల్లలతో ఎక్కువ సేపు సమయం పాటించాలని ఎండల కాలం ఎండకు ఎక్కువగా పిల్లలను బయటికి పంపవద్దని అవగాహన కల్పించారు. తదుపరి వర్షాలు ఎక్కువగా వస్తున్నాయి కాబట్టి చిన్న చిన్న కుంటలు కాలవలు ఎక్కువగా నీరు పారే ప్రదేశాలకు పిల్లలను పంపవద్దని తెలిపారు. పోషణ పక్వాడా ముగింపు కారణంగా తల్లులకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, స్కూల్ సిబ్బంది, ఏఎన్ ఎంఉల్లిగమ్మ,మహిళాపోలీస్‌తస్లిం,అంగన్వాడికార్యకర్తలు నాగమణి, సుభాషిని, జూలియా కుమారి,పిల్లల తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధరకు రాగులు కొనుగోలు



**హిందూపురం ఏప్రిల్ 22 (మనం న్యూస్):** హిందూపురం డివిజన్ లో రబీ సీజన్ నందు రాగి పంటను సాగు చేసిన రైతులు వద్ద నుండి ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ ద్వారా కనీస మద్దతు ధర అనగా క్వింటాలకు రూ.4290 లు మద్దతు ధరను చెల్లించి రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడునని హిందూపురం సహాయ వ్యవసాయ సంచాలకులు జి.యం.అల్తాఫ్ అలీఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతు సేవా కేంద్రాల నందు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేయబడునని ఆయన పేర్కొన్నారు.. ఈ రబీ సీజన్లో రాగి పంటను ఈ క్రాప్ లో నమోదు చేసుకుని ప్రభుత్వానికి పంటను అమ్మదలుచుకున్న రైతులు గ్రామవ్యవసాయ సహాయకుడిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకొనవలెనని తెలియ చేయచేశారు.అంతే కాకుండా ప్రభుత్వం వారు పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతులకు గోనె సంచులు, లోడింగ్ చార్జీలు మరియు రవాణా చార్జీలు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని తక్కువ ధరకు రాగి పంటను అమ్మి నష్టపోకుండా కనీస మద్దతు ధరను పొంద వలెనని ఏడి సూచించారు.

# టీకాలతోనే చిన్నారుల ఆరోగ్యం..

**– అనంత కిమ్స్ సవీర హాస్పిటల్ పీడియాట్రీషియన్ డాక్టర్ మనోహర్ గాంధీ – నేటి నుండి అంతర్జాతీయ టీకాల వారోత్సవాలు**



**అనంతపురం ఏప్రిల్ 22 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రతి చిన్నారి ఆరో గ్యానికి టీకాలు చాలా కీలకం. పుట్టిన శిశువు నుండి తప్పనిసరిగా టీకాలు వేయించాలి. దీంతో వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందుకోసం ప్రతి యేటా ఏప్రిల్ 23 నుండి అంతర్జాతీయ టీకాల వారోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా టీకాలపై ప్రజల్లో అవగాహన కోసం వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతారు. ఈ సంవత్సరం "ప్రతి ఒక్కరికీ టీకాలు అందుబాటులో ఉండడమనే కాక వైద్యులు ఓ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. టీకాలు మానవాళికి అందించిన గొప్ప విజయాలలో ఒకటి. గత 50 సంవత్సరాలలో టీకాలు కనీసం 154 మిలియన్ల ప్రాణా లను కాపాడాయి. శిశు మృతుల రేటు తగ్గడంలో టీకాల వాటా సుమారు 40శాతంగా ఉంది. పిల్లలకు టీకాలు అవసరమా? పిల్లల ఇమ్యూన్ సిస్టమ్ (రక్షణ వ్యవస్థ) పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల 5 ఏళ్ల వయస్సు వరకు వారు ప్రాణం తక సంక్రమణలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. టీకాలు వారికి రక్షణ కలిగిస్తాయి.టీకాల వల్ల ఏయే వ్యాధులను నివారించవచ్చు?శ్వాస సంబంధిత వ్యాధులు, విరేచనాలు అనేవి 5 ఏళ్ల లోపు పిల్లల మృతికి ప్రధాన కారణాలు. బిసిజి, డిపిటి, న్యూమోనియా వంటి శ్వాస సంబంధిత వ్యాధులకు, రోటవైరస్, కలరా, విరేచనాల నివారణకు టీకాలు ఉపయోగపడుతాయి. అంతేకాక హెపటైటిస్ ఏ,బి, పోలియో, మంప్స్, రుబెల్లా, చికెన్ పాక్స్, టిటానస్, హెచ్ పి వి (గర్భాశయ క్యాన్సర్), టైఫాయిడ్, మెనింజోకోకల్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ తదితరములన్ని ప్రభుత్వ టీకాల షెడ్యూల్‌లో ఉన్నాయి.ప్రభుత్వం అందించే టీకాలైన బిసిజి, హెపటైటిస్ బి, ఓపివి, డిపిటి, రోటవైరస్, ఇన్ఫ్లుఎంజా, తట్టు, గవదబిళ్లలు. ఇవిగాకుండా ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ద్వారా సిఫారసు చేసిన ఇతర టీకాలు కూడా ఉన్నాయి. చిన్నారుల తల్లిదండ్రులు డాక్టర్‌ను సంప్రదించి ఇటువంటి టీకాలు వేయించవచ్చు.ప్రభుత్వం, ఐఏపి టీకా షెడ్యూల్ ప్రకారం వయస్సు ఆధారంగా వేయాలి. సరైన సమయంలో టీకాలు వేయడం ద్వారా పిల్లలకు సమయానుసారంగా రక్షణ కల్పించవచ్చు.టీకాలు వేయించిన తరువాత వ్యాధులనుండి 100 శాతం రక్షణ లభిస్తుందా? అంటేప్రతివారు ఒకే విధంగా రెస్పాండ్ అవ్వరు, అయినా టీకాలు వేయించిన పిల్లలు తీవ్రమైన సంక్రమణ లకు గురయ్యే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. హెర్డ్ ఇమ్యూనిటీ అనే పద్ధతి ద్వారా టీకాలు ఇతరుల్ని కూడా రక్షిస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, క్యాన్సర్ చికిత్స పొందేవారు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిని గుర్తించాల్సి ఉంటుంది. పల్స్ పోలియో కార్యక్రమ సందర్భంగా టీకా వేయించాలా?అవును. పల్స్ పోలియో కార్యక్రమ ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక డ్రైవ్. 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఓపివి ఇవ్వడం అవసరం. ఇది రొటీన్ టీకాతో పాటు అందించాలి.చికెన్ పాక్స్ వంటి కొన్ని వ్యాధులు మినహా, మిగిలిన చాలా వ్యాధులకు టీకాలు అవసరం ఉంటుంది. అంతర్జాతీయ టీకాల వారోత్సవం గురించి అనంతపురం కిమ్స్ సవీర అస్పత్రి పిడియాట్రీషియన్ డాక్టర్ మనోహర్ గాంధీ మాట్లాడుతూ టీకా తరువాత జ్వరం, వాపు వంటి లక్షణాలు కనిపిస్తే అది పెద్ద సమస్య కాదని చెప్పాల న్నారు. హెపటైటిస్ బి, డిపిటి వంటి టీకాల తర్వాత స్వల్పమైన జ్వరం, వాపు, నొప్పి రావడం సర్వ సాధారణమన్నారు. ఇవి శరీరంలో టీకా ప్రతిస్పందనకు సంకేతాలని చెప్పవచ్చన్నారు.ఒక్కసారిగా బహుళ టీకాలు వేయించవచ్చని, ఇవి అధిక దుష్ప్రభావాలను కలిగించదన్నారు. దీని వలన డాక్టర్‌ను కలవాల్సిన అవసరం తగ్గుతుందన్నారు.పిల్లలను వ్యాధుల నుండి రక్షించడంలో టీకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.సమయానికి టీకాలు వేయించడం ద్వారా మన పిల్లలను భద్రంగా ఉంచుకోవాలన్నారు."టీకాలు వేయించండి – ఆరోగ్యాన్ని కాపాడండి అనే నినాదంతో తాము ముందుకు వెళ్తామన్నారు.

# క్షయ వ్యాధి,వడదెబ్బపై అవగాహన

**పుట్టపర్తి ఏప్రిల్ 22 మనంన్యూస్ :** పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం బీడుపల్లి గ్రామంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, క్షయ వ్యాధి వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండా లని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గుతో పాటు గళ్ళ పడదము, ఛాతిలో నొప్పి ఉన్న, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇచ్చేదరని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై పరీక్షలు చేస్తారని, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన ఉండాలని తెలిపారు .వీలయినంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటలలోపు మధ్యాహ్నం 3 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని, కాటన్ దుస్తులు దరించాలని, ప్రయాణంలో చెప్పులు, గొడుగు,నీరు తప్పని సరి తీసుకెళ్లాలని, తరచూ నీరు, ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని, రోడ్ల



మీద అమ్మే చల్లని,రంగు పానీయాలు,కలుషిత ఆహారం తీసుకోరాదని, తాజా కూరగాయలని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలని,నీరు, పళ్ల రసాలు,కొబ్బరి నీళ్ళు ఎక్కువగా తీసుకోవాలని, భోజనం మితంగా తీసుకోవాలని, ఎవరైనా అస్వస్థకు గురి అయితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని, పౌష్టి కాఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియ పరచి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు రాధ, అనురాధ ,టీ బి హ్చ్ వి రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు గులాబ్ జాన్, లక్ష్మీదేవి ,పాల్గొనడం జరిగింది.

# కర్ణాటక మద్యం, అక్రమ రవాణా, బెల్ట్ షాపుల నిర్వహణపై కఠిన చర్యలు

**పుట్టపర్తి ఏప్రిల్ 22 మనం న్యూస్ :** కర్ణాటక మద్యమ్ అక్రమ రవాణా, నాటు సారా తయారీ, బెల్ట్ షాపుల నిర్వహణ చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఉమ్మడి జిల్లా, నాగమద్దయ్య పేర్కొన్నారు. సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వారి కార్యాలయం లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య జిల్లాలో నాటుసారా నిర్మూలన కోసం , ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం నవోదయం 2.0 అమలు తీరును సమగ్రంగా సమీక్షించారు. అందులో భాగంగా పాత నేరస్తులను, అనుమానితుల పై నిఘా ఉంచాలని వారిని బైండోవర్ చేసి వారు మరలా నాటు సారాయి కేసుల్లో పట్టుబడితే లక్ష్య, జరిమానా చెల్లించేలా కఠినంగా వ్యవహరించాలని , చట్టానికి వ్యతిరేకంగా నాటుసారా తయారుచేసిన, రవాణా చేసిన పి.డి. యాక్టు చట్టం ప్రయోగిం చేందుకు పేర్లు ప్రతిపాదించాలని తెలిపారు. ఈ సందర్భంగా నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లం నిల్వల పై నిఘా ఉంచి బెల్లం విక్రయదారుల పై నిఘా ఉంచి వారికి నాటు సారా తయారీదారులకు బెల్లం సరఫరా చేసినట్లుయితే నాటుసారా కేసుల్లో బెల్లం విక్రయదారులను కూడా చేర్చాలని ఆదేశించారు .గ్రామాల్లో విస్తృతంగా నాటుసారా పై రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అటవీ శాఖలను సమన్వయం చేసుకొని అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో నాటుసారాకు బానిసలైన వారిని గుర్తించి వారికి డి-అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించి వారు కోలుకునే విధంగా చర్యలు తీసుకొని వారికి పునరావాస చర్యల్లో భాగంగా వారికి ఉపాధి మార్గాలు కల్పించుటకు ప్రతిపాదనలు తయారుచేయాలని జిల్లాలోని ఇన్స్పెక్టర్లందరికీ తెలియజేశారు. నాటు సారా మానుకుని ఇతర ఉపాధి లేని వారికి జీవనోపాధి కల్పించేలా ప్రతిపాదనలు తయారు చేయమని ఆదేశించారు.శ్రీ సత్య సాయి జిల్లాకు కర్ణాటక సరిహద్దు ప్రాంతం ఎక్కువగా ఉన్నందున కర్ణాటక నుండి మద్యం రవాణా సులువుగా అవుతుందని దానిని నిరోధించాలని, ఇంటెలిజెన్స్ వ్యవస్థను పెంపొందించుకుని కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో కర్ణాటక మద్యం మన జిల్లాలోనికి రవాణా కాకుండా ప్రభుత్వ ఆదా యానికి గండి కొట్టే వారిపై కఠినచర్యలకుఆదేశించారు.అందరూ ఇన్స్పెక్టర్లు కర్ణాటక మద్యం రవాణా నిలువరించుటకు ఎప్పటికప్పుడు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకొని పూర్తిగా నిర్మూలించాలని ఆదేశించడ మైంది.జిల్లాలో కల్తీ కల్లు పూర్తిగా నిర్మూలించాలని,ఎక్కడకూడాకల్తీఅనేమాట వినపడకూడదని హెచ్చరించారు. తరచూ కల్లు దుకాణాల్లో శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కి పంపి రిపోర్టులు తెప్పించుకొని కల్తీ లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించడమైనది. సమీక్షా సమావేశంలో మద్యం బెల్టుషాపుల నిర్మూలించుటకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ఎక్కడా కూడా బెల్టు షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం చడం జరిగింది. మద్యం షాపులు, బార్ల నందు ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా నిరంతరం తనిఖీలు చేయాలని



ముఖ్యంగా ఎమ్మార్పీ , సమయ పాలనలో ఉల్లంఘనలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఇన్స్పెక్టర్లు అందరూ నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించ చుటకు వేగంగా చర్యలు తీసుకోవాలని, కోరారు.సమీక్ష సమావేశంలో జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి గోవింద్ నాయక్, శ్రీ సత్య సాయి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులు ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ , పుట్టపర్తి ఇన్స్పెక్టర్ నాగరాజు , జిల్లాలోని అన్ని స్టేషన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరేసముద్రంలో శ్రీ వడిశలమ్మ శ్రీ మారెమ్మ జాతర మహోత్సవం

– హాజరైన మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న



**మడకశిర,ఏప్రిల్ 22,మనంన్యూస్:** మడకశిర మండలం,పంచాయతీ కేంద్రమైన హరేస ముద్రంలో మంగళవారం శ్రీ వడి సలమ్మ,గ్రామ దేవత శ్రీ మారెమ్మ జాతర మహోత్సవం సంద ర్భంగా అమ్మ వార్లకు హారతి (దీపాలు) ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంపీపీ అశ్వర్థరామప్ప ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు,నాయకులు,కార్యకర్తలు భారీగా ఘన స్వాగతం పలికారు.ఉరుములతో ఊరేగింపుగా గ్రామంలో అమ్మ వార్లను పట్టం చేసిన ప్రదేశం చేరుకొని మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు జరిపించారు.మహమంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.అనంతరం మాజీ ఎంపీపీ అశ్వర్థరామప్ప ఆహ్వానం మేరకు వారి నివాసం చేరుకుని విందు భోజనంలో పాల్గొన్నారు.వారి కుటుంబ సభ్యులకు అయన ధన్యవాదములు తెలియజేసారు.తమ ఆహ్వానం మన్నించి అమ్మవార్ల జాతర మహోత్సవంనకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్నతో పాటు టిడిపి శ్రేణులకు వారు శాలువా కప్పి,పూలమాలలువేసి ఘనంగా సన్మానించారు. అదేవిదంగా టిడిపి నాయకులు కురుబ భీరలింగప్ప నివాసం నకు వెళ్లి శ్రీ వడి సలమ్మ, శ్రీ మారమ్మ హారతి ఉత్సవం విందుభోజనం అరగించారు.ఆ కుటుంబ సభ్యులు కూడా ఘనంగా సన్మానించారు.ఏది ఏమైనను హరేసముద్రం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు అడు గడు గునా ప్రజలు,నాయకులు ఘన స్వాగతం పలకడం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆది నారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్,రైతు తాలూకా అధ్యక్షుడు రాజ్ గోపాల్, యువ నాయకులు పత్తికుంట నరేష్,జయసింహా, నరసేగౌడ్, నాయకులు పుల్లీకుంట జయరామప్ప,హేమావతి రంగప్ప,ఆటో కేంచప్ప, శివ కుమార్(బుజ్జి)గాజుల రాజు, ఈశ్వరప్ప, శ్రీనివాస్, హనుమంతరాయప్ప, ఈశ్వర్, రంగనాథ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.





# టిడిపి పార్టీ బూత్ కమిటీ ఎన్నిక



**గార్లదిన్నె ఏప్రిల్ 22 మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకుసింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ అలాగే పార్లమెంట్ సబ్యూలు అంబికా లక్ష్మి నారాయణ ద్వి సభ్య కమిటి సబ్యూలు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలం నరసనాయుడు సూచనల మేరకు గార్లదిన్నె మండల హెడ్ కోర్టర్ లోని 44 వ బూత్ నుండి 50 వ బూత్ వరకు కుటుంబ సాధికారిత సబ్యూలను 60 ఓటర్లకు ఇద్దరినీ నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ . క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లు, గ్రామ నాయకులు, గ్రామ కమిటీ సబ్యూలు, అందరూ కలిసి సాధికారిత కమిటీ సబ్యూలిని ఎన్నుకోవడం జరిగింది మండలం కన్వీనర్ పాండు అన్నారు.



# పట్టణంలో నీటి ఊటలను అరికట్టుతాం

మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు



**హిందూపురం టౌన్ ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** స్థానిక మున్సిపాలిటీకి ఎడిసి గ్రాంట్ కింద రిలీజ్ అయిన రెండు కోట్ల రూపాయల నిధుల్లో మొదటి విడదగా వచ్చిన నీటి సరఫరా కోసం పైప్ లైన్ల మెటీరియలు, ఎల్ఇడి బల్బులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నాయి. మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, కమిషనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు సతీష్ కుమార్, మల్లికార్జున, గిరీష్ కుమార్ తదితరులు సామగ్రిని మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ – కమిషనర్లు మాట్లాడుతూ ఒక వారం రోజు లోపల మరిన్ని సామాగ్రి పరికరాలు దాదాపు 850 పైగా బల్బులు మున్సిపాలిటీ రానున్నాయని అన్నిటిని కూడా వారం రోజుల్లోపు పట్టణంలోని అన్ని వార్డులకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామని అలాగే ఎక్కడ లీకేజీ తావు లేకుండా అన్నిటినీ కూడా మరమ్మతులు చేయించి నీటి సరఫరా మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.

# సేంద్రీయ ఎరువులతోనే అధిక దిగుబడులు సాధ్యం

– ఏపీ సీఎన్ ఎఫ్ అధికారి



**అమరాపురం,ఏప్రిల్ 22,మనంన్యూస్:** సేంద్రియ రువులు వాడకం ద్వారా పంటలు అధిక దిగుబడులు సాధించేందుకు ఎంతగానో దోహద పడుతుందని ప్రకృతి వ్యవసాయం (ఏపీసి ఎన్ఎఫ్) అధికారి తెలిపారు.మం డలంలోని వలసలో మంగళవారం ప్రకృతి వ్యవసాయం,సేంద్రియ ఎరువులు వినియోగం పట్ల రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసే సమయంలో రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడాలన్నారు.రైతులు పంటలు సాగు చేసే ముందు రసాయనిక ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులను వాడాలని వారు సూచించారు. తద్వారా పంటలు అధిక దిగుబడి సాధించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం అధికారులు దేవిరమ్మ, లక్ష్మీ నరసప్ప,శివకుమార్, వెలుగు సీసీలు వారి సిబ్బంది, ఉద్యాన వన శాఖ అధికారులు,ప్రకృతివ్యవసాయశాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వడిసలమ్మ,శ్రీ మారమ్మ జాతర మహోత్సవంలో వైసీపీ శ్రేణులు



**మడకశిర,ఏప్రిల్ 22,మనంన్యూస్:** మడకశిర మండలం,హరేసముద్రం గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ వడిశలమ్మ,గ్రామ దేవత శ్రీ మారమ్మ జాతర మహోత్సవంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,లీగల్ సెల్ విభాగం అధ్యక్షులు వైసి గోవర్ధన్ రెడ్డితో పాటు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారికి పూజలు జరిపించి,మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు.స్థానిక సర్పంచ్ కురుబ కరియన్న ఆహ్వానం మేరకు వారు అమ్మవార్ల జాతరలో పాల్గొని సర్పంచ్ తన నివాసంలో ఏర్పాటు చేసిన మారమ్మ విందు భోజనంలో పాల్గొన్నారు.గోవర్ధన్ రెడ్డితో పాటు,వైసీపీ శ్రేణులకు సర్పంచ్ కాషాయం కండువాలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మడకశిర మండల కన్వీనర్ రామిరెడ్డి, నాయకులు, నాగభూషణరెడ్డి,ధను,గోపి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వడిసలమ్మ శ్రీ మారమ్మ జాతర మహోత్సవంలో అధ్యక్షులు అనంతరాజు

**మడకశిర,ఏప్రిల్ 22,మనంన్యూస్:** మడకశిర మండలం,పంచాయతీ కేంద్ర మైన హరే సముద్రంలో మంగళవారం నిర్వహించిన శ్రీ వడిసలమ్మ, గ్రామ దేవత మారమ్మ జాతర మహోత్సవం సందర్భంగా హారతి ఉత్సవాల్లో వైసీపీ సీనియర్ నాయకుడు, రొళ్ల జడ్పీటీసీ, కుంచిటిగర సంఘం అధ్యక్షులు బి. అనంతరాజు హాజరయ్యారు.అమ్మవార్లకు పూజలు జరిపించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.స్థానిక సర్పంచ్ కురుబ కరియన్న ఆహ్వానం మేరకు వారి నివాసంలో ఏర్పాటు చేసిన జాతర విందు భోజనంలో పాల్గొన్నారు.తమ ఆహ్వానం మన్నించి తమ నివాసంలో విందు భోజనంనకు హాజరైన అనంతరాజుతో పాటు,వైసీపీ నాయకులకు సర్పంచ్ శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఐఓసి డిపో ఆధ్వర్యంలో మహిళలకు 44 లక్షలతో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**గుంతకల్లు ఏప్రిల్ 22 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఉమ్మడి రాష్ట్ర కార్యాలయం న్యూ గుంతకల్ ఐఒసి డిపో ఆధ్వర్యంలో మండలంలోని నక్కనదొడ్డి పంచాయతీలో అనంతపురం జిల్లా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిసోషల్ రెస్పాన్సిబిలిటీ ( సిఎస్ఆర్ ) నిధులతోనాలుగు గ్రామాల మహిళల కొరకు ఐఓసి ( సిఎస్ఆర్) నిధులతో 44 లక్షలతో నక్కన దొడ్డి తాండలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఐఓసి సీనియర్ డిపో మేనేజర్ హరీష్ కుమార్ రెడ్డి చేతుల మీద ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నక్కనదొడ్డి పంచాయతీ సర్పంచ్ వరలక్ష్మి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డిపో మేనేజర్ హరీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...నక్కన్ దొడ్డి పంచాయతీకి జిల్లా కలెక్టర్ వారు మరియు జిల్లా అధికారులు ఎంతో సహకరించారు వారి కూడా మా ఐఓసి తరుపున కృతజ్ఞతలుతెలిపారు. శిక్షణకు వస్తున్న మహిళలకు మధ్యాహ్నం ఉచిత భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శిక్షణ తరగ తులు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రజలు మరియు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కూడా ఐఓసీ కొరకు ఎంతో సహకారాలుఅందించారనివారికి మన స్ఫూర్తిగా మా ఐఓసీ తరపున కృత జ్ఞతలు తెలియ జేశారు. శిక్షణఅయినవెంటనే వారికి కుట్టుమిషనలు ఇవ్వడం జరుగుతుం దని యంత్ర శిక్షణా కేంద్రంకి మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఓసీ మేనేజర్అధికారులురాజేంద్రప్రసాద్,ఐఓసి ఎంప్లాయ్ సెక్రెటరీ ఖలీల్ భాషా, అధికారులు ఎన్ఐసి డైరెక్టర్గోవిందరాజులు,బొజ్జ నాయక్, అధికారులు ఐఓసీ లైసెనర్ జి ఏ నజీర్ పాల్గొన్నారు.

